# గురు కృప ఎంత గొప్పది ?

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019

సర్వం శ్రీసాయి



★గురు ప్రసాదతః
స్వాత్మనాత్మారామ నిరీక్షణాత్★
★సమతాముక్తి మార్గేణ
స్వాత్మజ్ఞానం ప్రవర్తతే''★

గురువు అనుగ్రహం లేనివారు ఎంతటి వారైనా వేదవేదాంగ పారంగతులైన ఆత్మతత్వాన్ని పొందలేరు.మనలో అంతర్యామిగా కనిపించకుండా ఉన్న పరమాత్మను గురు ప్రసాదము చేత నిరీక్షిస్తూ ఓపికతో ఉన్న సమత్వపరులకే ఆత్మజ్ఞానము కలుగునని పరమేశ్వరుడు ప్రబోధించారు.

# గురు కృప ఎంత గొప్పది ?

*గురుకృప* ఎంత గొప్పది అంటే ఎండిపోయిన మోడు కూడా చిగురించే గలదు. మన అందరి సద్గురువు శ్రీ సాయి నాధుని యొక్క దివ్య కృపామృతం ఎంత గొప్పదో సాయినాధుని సద్గురువుగా భావించి సాయి సేవలో తరిస్తున్న మన అందరం గురుకృపను పొందే జన్మే గొప్ప జన్మ .అటువంటి గురుకృప విలువ ఎంతటిదో .............

గురువు యందు నిజమైన భక్తి కలిగినవారికి సర్వ సత్యములూ తమంత వాటంతట అవే తెలుస్తాయి.

ఎవరు గురువు యందు భక్తి కలిగి, నిష్ఠ కలిగి జీవిస్తుంటారో అటువంటివారికి వారి తల్లిదండ్రులు మాత్రమే కాదు వారి పూర్వీకులు కూడా ధన్యులవుతారు.

‘ ‘ *గురు ప్రసాదతః స్వాత్మనాత్మారామ నిరీక్షణాత్*

*సమతాముక్తి మార్గేణ స్మాత్మజ్ఞానం ప్రవర్తతే’ ’ *

.గురువు అనుగ్రహం లేనివారు ఎంతటి వారైనా వేదవేదాంగ పారంగతులైన ఆత్మతత్వాన్ని పొందలేరు.

మనలో అంతర్యామిగా కనిపించకుండా ఉన్న పరమాత్మను గురు ప్రసాదము చేత నిరీక్షిస్తూ ఓపికతో  ఉన్న సమత్వ పరులకే ఆత్మ జ్ఞానము కలుగునని పరమేశ్వరుడు ప్రబోధించారు.

చదువురాని శిష్యుడైన తోటకాచార్యులను ఆదిశంకరులు తన సంకల్పశక్తిచేత విద్యావంతుని మార్చారు.

గురువును దైవంగా భావించి పరిపూర్ణ మైన గురుసేవ చేసినందువల్ల తోటకాచార్యులకు గురు అనుగ్రహం లభించింది.

బోధ, శ్రవణ, ధ్యానాదులు కంటే ఎక్కువగా గురువు అనుగ్రహం ఫలితానిస్తుందని భగవాన్ రమణ మహర్షి అన్నారు.

తత్వజ్ఞాని అయిన గురువు చూపువలన కొందరిని,తలంచి కొందరిని, స్పర్శచే కొందరిని ముక్తులను చేస్తారు.

‘ ‘ *భిషజేభవరోగిణామ్* ” అనగా ఎవరిది పరిపక్వ మనసో, అపరిపక్వ మనసో అని తెలుసుకొను భవరోగ వైద్యుడు గురువు.

అందువలన అన్ని ధ్యానములకంటే గురు ధ్యానమే శ్రేష్ఠం. అన్ని పూజలకంటే శ్రీ గురుపాదపూజయే అత్యంత ఉత్తమము. సర్వ మంత్రాల కంటే గురువాక్యమే శక్తి కారకం - శక్తిప్రేరకం.

శ్రీ గురుకృపయే ముక్తికి మూలం.

శ్రీరాముడు కూడా గురుపైన వశిష్ఠుడుని, శ్రద్ధా, విశ్వాసంతో సేవించిన ఫలితంగానే వశిష్ఠమహర్షి వారికి యోగ వాశిష్ఠాన్ని బోధించారు.

గురుతత్వం ఆత్మతత్వంగా విశ్వమంతా వ్యాపించి ఉంది. అందు వలన ఆత్మానుభవం సాధించాలంటే అనుభవజ్ఞుడైన గురువును ఆశ్రయించి ఓర్పు సహనంతో గురుసేవచేయాలి.

జీవునిలో అతనికి తెలియకుండా వున్న ఆత్మతత్వాన్ని తెలియ పరచి, జ్ఞానధనాన్ని అందించేవారే అసలైన గురువు.

‘ *కాశీక్షేత్రం నివాసశ్చ జాహ్నవీ చరణోదకమ్*

*గురుర్విశ్వేశ్వరః సాక్షాత్ తారకం బ్రహ్మ నిశ్చయమ్*

గురువు ఎక్కడ నివాసిస్తున్నారో అ స్థానమే కాశీ క్షేత్రము. గురువు పవిత్ర చరణములను కడిగిన నీరే పవిత్ర గంగ. గురువు సాక్షాత్ విశ్వేశ్వరుడు. గురు మహాత్ముడు అడుగులు వేసిన ప్రతి స్థలము పవిత్ర పుణ్యక్షేత్రము. గురువు తాకిన వస్తువులు పరమ పవిత్రమైనవి.

గురుకృపాతో చూసే చూపుల నుండి వెలువడిన కిరణ మన పైన ప్రసారముతోనే మనలో అజ్ఞానాంధకారం భగ్నమై అఖండ జ్ఞాన జ్యోతి వెలుగు తుంది.

# సర్వం శ్రీసాయి



*యే మనుష్యః మాం ఆశ్రతః!*



*తాన్ సర్వేస్యః కర్మ వినాశనః లభై!!*

***గురు ప్రసాదతః స్వాత్మనాత్మారామ నిరీక్షణాత్***
***సమతాముక్తి మార్గేణ స్వాత్మజ్ఞానం ప్రవర్తతే"***

గురువు అనుగ్రహం లేనివారు ఎంతటి వారైనా వేదవేదాంగ పారంగతులైన ఆత్మతత్వాన్ని పొందలేరు.మనలో అంతర్యామిగా కనిపించకుండా ఉన్న పరమాత్మను గురు ప్రసాదము చేత నిరీక్షిస్తూ ఓపికతో  ఉన్న సమత్వపరులకే ఆత్మజ్ఞానము కలుగునని పరమేశ్వరుడు ప్రబోధించారు.